PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 25-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 113 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధంగా ఉండాలి: సీడీఎస్ అనిల్ చౌహాన్

- యుద్ధానికి సిద్ధంగా ఉండాలి: స్వల్పకాలిక మరియు సుదీర్ఘ కాలం పాటు జరిగే యుద్ధాలకు భారత్ సిద్ధంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పిలుపునిచ్చారు.
- అణు ముప్పు: చైనా, పాకిస్థాన్ వంటి అణు సామర్థ్యం ఉన్న దేశాల నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి మనం ఎప్పుడూ సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.
- ఉగ్రవాదం - సరిహద్దు వివాదాలు: ఉగ్రవాదాన్ని అణిచివేయడంతో పాటు, సరిహద్దు వివాదాల కారణంగా వచ్చే భూతల ఘర్షణలను ఎదుర్కోవడానికి సైన్యం సన్నద్ధం కావాలని సూచించారు.



2లో


## పీఎం అభ్యర్థిగా ప్రియాంక గాంధీ..? రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్: కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధాని అభ్యర్థిగా ప్రియాంకా గాంధీని ఎన్నుకోవాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపై ఆమె భర్త రాబర్ట్ వాద్రా స్పందించారు. పార్టీ కార్యకర్తలంతా తమ సతీమణి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని..

పేజి 2లో ▶



## జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం: తితిదే ఛైర్మన్



- వైకుంఠద్వార దర్శన సమయం: తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల (జనవరి) 8 వరకు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్నట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.
- టోకెన్లు లేని వారికి అనుమతి: జనవరి 2వ తేదీ నుంచి టోకెన్లు లేని భక్తులను కూడా స్వామివారి దర్శనానికి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు.

పేజి 2లో ▶

తిరుమల: వైకుంఠద్వార దర్శన ఏర్పాట్ల కోసం రెండు నెలలుగా పనిచేస్తున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం సబ్‌కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్‌పై బీఆర్ నాయుడు స్పందించారు.

## మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి



భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

- అన్ని శాఖలకు సంబంధించి పాలసీ
- క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

2లో..

## కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు




- అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు
- సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం
- అందుకే సచివాలయానికి రావడం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్ లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు.

పేజి 2లో ▶



## చెక్‌డ్యామ్‌లు కూలాయా.. కూల్చివేశారా ?

- అంతుచిక్కని చెక్‌డ్యామ్‌ల విధ్వంసం
- పరస్పర విమర్శలతో అసలు సమస్య పక్కకు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెంచడంతోపాటు రైతులకు సాగునీరు ఇచ్చేందుకు గతంలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో వందల కోట్లు ఖర్చుచేసి నిర్మించిన ఈ చెక్‌డ్యామ్స్ ద్వారా దాదాపు 10 వేల ఎకరాల్లో సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. కానీ ఇప్పుడు వాటి ఉనికే ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగిస్తోంది.

పేజి 2లో ▶

## అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ భయపడుతున్నారు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## సంక్రాంతి స్పెషల్.. ఈ 16 రైళ్లు హైటెక్ సిటీలోనే ఎక్కొచ్చు!




2లో

## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం



2లో

## అతి వేగంగా గోడను ఢీకొన్న బైక్




### ముగ్గురు యువకులు దుర్మరణం

అతివేగం ముగ్గురు యువకుల ప్రాణాలను తీసింది. బైక్ అదుపుతప్పి గోడను ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలోని పోలమూరు గ్రామంలో జరిగింది. ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో పోలమూరులో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు అర్ధరాత్రి 12 గంటల 30 నిముషాల సమయంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళుతుండగా బైక్ అతి వేగంతో వెళ్లి అదుపుతప్పింది. రోడ్డు ఖాళీగా ఉండటంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి షాప్ గోడను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలంలోనే ఇద్దరు యువకులు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులు కొల్లు సత్యనారాయణ (28), యేలేటి అంజిబాబు (25), యేలేటి రాజు (19) గా గుర్తించారు.

పేజి 2లో ▶

# కెసిఆర్ ధోరణి మార్చుకో

**తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు**
**అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు**
**ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి**

ఖమ్మం,డిసెంబర్23: తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల
హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# సంక్రాంతి స్పెషల్..
## ఈ 16 రైళ్లు హైటెక్ సిటీలోనే ఎక్కొచ్చు!

మొదటి పేజీ తరువాయి

సంక్రాంతికి ఊరెళ్తున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీని నియంత్రించేందుకు తాత్కాలిక స్టాపేజీని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా పలు ప్రాంతాల మధ్య సర్వీసులందించే 16 రైళ్లకు హైటెక్ సిటీ స్టేషన్ లో తాత్కాలిక స్టాపేజీ కల్పించింది. దీంతో జనవరి 7 నుంచి 20వ తేదీ వరకు హైటెక్‌సిటీ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రయాణికులు ఈ రైళ్లను హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లోనే ఎక్కొచ్చు. ఈ మేరకు ఆయా రైళ్ల నంబర్లు, గమ్య స్థానాలు, ఆ స్టేషన్‌కు రైలు చేరుకునే, బయల్దేరే సమయం వంటి వివరాలతో అధికారులు చార్ట్‌ను విడుదల చేశారు.

# అసెంబ్లీకి రావడానికి కేసీఆర్ భయపడుతున్నారు:

మొదటి పేజీ తరువాయి

తల్లాడ: ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు.

# చెక్‌డ్యామ్‌లు కూలాయా.. కూల్చివేశారా ?

మొదటి పేజీ తరువాయి

చెక్ డ్యామ్స్ వరుసగా కూలిపోతుండటం హాట్ టాపిక్‌గా మారింది. నవంబర్‌లో గుంపుల–తనుగుల గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ రాత్రికి రాత్రే కొట్టుకుపోయిన ఘటన కలకలం రేపింది. తిరిగి రెండ్రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి శివార్లలో మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం పూర్తిగా ధ్వంసమైపోయింది. ఈ రెండిటి ఆధారంగా వందల ఎకరాలు సాగవుతున్నాయి. ఉన్నట్టుండి రెండూ కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల రైతాంగానికి తీరని నష్టం జరుగుతోంది. ఆ నష్టం ఒక ఎత్తయితే? అసలు ఉన్నట్టుండి ఈ చెక్ డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోతున్నాయి? ప్రమాద వశాత్తు అలా జరుగుతోందా? లేక పనిగట్టుకుని ఎవరైనా కూల్చేస్తున్నారా అన్న ప్రశ్నలకు ప్రస్తుతానికి సమాధానం దొరకడం లేదు. నిజానికి వరుసగా కుప్పకూలే అవకాశం లేదు. దీంతో ఇప్పుడీ ఘటను రాజకీయంగా వేడి రాజేస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల పరస్పర విమర్శలు పెంచేస్తున్నాయి. చెక్ డ్యామ్‌లు కూలిన విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ నేతలు అక్కడకు వెళ్ళి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయించిన నాసిరకం పనులు, అనాలోచిత చర్యల వల్లే చెక్ డ్యామ్ కూలిందని ఆరోపించారు. దాంతో బీఆర్ఎస్ నేతలు క్షేత్రస్థాయికి వెళ్లి అధికార పార్టీపై ఎదురుదాడి మొదలు పెట్టారు. తనుగుల దగ్గర కూలిన చెక్ డ్యామ్ దగ్గరికి మాజీ మంత్రులు హరీష్, గంగుల వెళ్లి ఇసుక మాఫియా కోసమే బాంబులు పెట్టి పేల్చివేశారని ఆరోపించారు. అది కూలిపోయిందా పేల్చివేశారా అన్న చర్చలు, విచారణలు జరుగుతుండగానే అడవి సోమన్ పల్లి వద్ద ఉన్న చెక్ డ్యామ్ కొట్టుకుపోవడం ఇంకా సంచలనమైంది. అడవి సోమన్ పల్లి విచారణకు బీఆర్ఎస్ నిజ నిర్ధారణ బృందాన్ని పంపింది. నీటిపారుదల నిపుణులు, బీఅరెస్ నేతలతో కూడిన ఆ టీమ్ శనివారం అక్కడకు చేరుకుని చెక్ డ్యామ్ కూలిపోలేదని కూల్చివేశారని ప్రకటించింది. దానికి తోడు ఆదివారంనాడు మీడియాతో మాట్లాడిన కేసీఆర్ కూడా చెక్ డ్యామ్‌లను బాంబులు పెట్టి పేల్చివేస్తారా?? ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తారా..? మేం అధికారంలోకి రాగానే దోషులు పాతాళంలో ఉన్నా పట్టుకు వస్తామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు చెక్ డ్యామ్‌ల చుట్టూ ఏం జరుగుతోందన్న చర్చలు నడుస్తున్నాయి. లక్షలాది క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు కూడా చెక్కుచెదరకుండా ఉన్న చెక్ డ్యామ్స్ ఉన్నట్టుండి, అదీ కూడా ఎలాంటి వరదలు లేని టైంలో ఎలా కొట్టుకుపోతాయని ప్రశ్నిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. ఇసుక మాఫియా కోసం అధికార పార్టీ నేతలే ఇలాంటి దుశ్చర్యలకు పాలడ్డారంటూ విమర్శలు మొదలుపెట్టారు. బాంబులు పెట్టి పేల్చారంటూ ప్రతిపక్ష నేతలు పదే పదే ప్రస్తావించడం అధికార పార్టీకి కాస్త ఇబ్బందిగానే మారింది. నాణ్యతాలోపం వల్లే కూలిందని తొలుత ప్రకటించిన కారణంగా ఇప్పుడు ఆత్మరక్షణలో పడ్డామన్న అభిప్రాయం పెరుగుతోంది. లోకల్ లీడర్స్ తొందరపాటు వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని హస్తం క్యాంపులో
చర్చలు సాగుతున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కూలిపోయాయా.. లేక కూల్చివేశారా..? అనేది తేల్చాల్సింది ప్రభుత్వమే. ఇందుకు కారణమైన వారిని పట్టుకుని శిక్షించాల్సిదే.

# ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

**పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ**
**సిద్దార్థలో వసతి గృహం ప్రాంభించిన సత్యకుమార్ యాదవ్**

విజయవాడ,డిసెంబర్23
విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్దార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజురు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గ్దదె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# అతి వేగంగా గోడను ఢీకొన్న బైక్

మొదటి పేజీ తరువాయి

మృతదేహాలను పంచనామా నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పెనుమంట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. యువతకు శక్తివంతమైన బైకులు ఇచ్చేముందు తల్లిదండ్రులు మరింత జాగ్రత్తలు తీసుకొని సరైన పర్యవేక్షణ కల్పించాలని హితవు పలికారు.

# సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధంగా ఉండాలి: సీడీఎస్ అనిల్ చౌహాన్

మొదటి పేజీ తరువాయి

అణు దేశాలైన చైనా, పాకిస్థాన్ నుంచి ముప్పు పొంచి ఉన్న వేళ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం, సరిహద్దు వివాదాలు సవాళ్లుగా ఉన్నాయని గుర్తుచేసిన ఆయన.. స్వల్పకాలిక, సుదీర్ఘ యుద్ధాలకూ భారత్ సిద్ధం ఉండాలని సూచించారు. ఈ మేరకు ఐఐటీ బాంబేలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
"మన ఇద్దరు ప్రత్యర్థులు అణుసామర్థ్యం కలిగి ఉన్నారు. వాటి నుంచి వచ్చే ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి మనం సిద్ధంగా ఉండాలి. గతంలో నిర్వహించిన ఆపరేషన్ల మాదిరిగానే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి స్వల్ప, దీర్ఘకాలిక ఘర్షణలకు సిద్ధంగా ఉండాలి. ఇప్పటికే కొనసాగుతోన్న సరిహద్దు వివాదాల కారణంగా భూతల ఘర్షణల్లో పోరాడేందుకు సంసిద్ధంగా ఉండాలి. అయితే వీటిని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలి. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, హైపర్ సోనిక్స్, రోబోటిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్ పోరాట తీరును మారుస్తున్నాయి" అని అన్నారు.

# పీఎం అభ్యర్థిగా ప్రియాంక గాంధీ..? రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

చాలా చోట్ల నుంచి ఇలాంటి డిమాండ్లు వస్తూనే ఉన్నాయని అన్నారు. రాజకీయాల్లో ప్రియాంక ముందడుగు వేయాలని.. తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ప్రియాంక దృష్టి ప్రజా సమస్యలపైనే ఉందన్నారు.
ఇటీవల కాంగ్రెస్ నేత ఇమ్రాన్ మసూద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రియాంకా గాంధీని ప్రధాన మంత్రిగా ఎన్నుకుంటే ఆమె తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ లాగా మంచి ప్రజాదరణ సొంతం చేసుకుంటారని అన్నారు. శత్రు దేశాలకు తగిన బుద్ధి చెబుతారన్నారు.రాహుల్ గాంధీ గురించి మీడియా ప్రశ్నించగా.. వారిరువురు కలిసి పని చేస్తారని చెప్పుకొచ్చారు.

# ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు

అమరావతి: ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
"1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం" అని చంద్రబాబు వివరించారు.

# జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం: తితిదే ఛైర్మన్

మొదటి పేజీ తరువాయి

"టోకెన్లు లేకుంటే తిరుమలకు రానివ్వరంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నా. తిరుమలకు వచ్చే వారికి అనుమతి నిరాకరించే హక్కు ఎవరికీ లేదు. టోకెన్లు ఉన్న భక్తులనే దర్శనానికి అనుమతిస్తామని చెప్పాం. జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం. తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల 8 వరకు వైకుంఠద్వార దర్శనం" అని తితిదే ఛైర్మన్ వివరించారు.

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం

# సామాజిక ఆరోగ్య కేంద్రం- చికిత్స విధానం- ప్రాణానికే సంకటం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలకు విలువ ఇవ్వకుండా, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించే చికిత్సవిధానం, డాక్టర్లపట్ల ఏమరపాటు వహించినా, ప్రాణాలకేముప్పు వాటిల్లడం అంటే ఇదేనేమో! చేర్యాల పట్టణ కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేసిన ప్రాథమిక చికిత్స కాస్త వికటించి గ్యాంగ్రెయిన్ ఇనొక్షన్ వరకు విషమించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నవంబర్ మాసంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఓ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు పాఠశాలకు వెళ్తున్న క్రమంలో స్కూటీ పై నుండి జారి పడడం జరిగింది విషయం.తెలుసుకున్న ఉపాధ్యాయులు హుటాహుటిన ప్రభుత్వ దావఖానకు తీసుకెళ్లగా ఆ సమయంలో అందుబాటులో ఉన్న మెడికల్ సూపరింటెండెడ్ వచ్చి చూసి, కుట్లు వేయమని అటెండర్ కి చెప్పి పది రోజులలో తగ్గుతుందని చెప్పి వెళ్లిపోయారు. ఆ క్రమంలో అటెండర్ ఎనస్తీషియ ఇచ్చి, కుట్లు వేసి ఒక టి.టి మరియు పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ వేసి నాలుగు రోజుల వరకు టాబ్లెట్స్ ఇచ్చి పంపివేశారు. నెమ్మది నెమ్మదిగా మూడు రోజుల తర్వాత నుండి పేషెంట్ కాలులో క్రమంగా గ్యాంగ్రేయిన్ ఇనొక్షన్ ప్రారంభం కావడంతో అప్రమత్తమై వెంటనే పట్టణంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడి వైద్యులు వ్యాధితీవ్రతను గుర్తించి, నిర్లక్ష్యంగా చేసిన ప్రథమ చికిత్స పద్ధతే ప్రాణ సంకటంగా మారిందని, వెంటనే ఆ హాస్పిటల్లో కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చినటువంటి ప్రాంతం నుండి ఒక లీటర్ వరకు ఫ్లూయిడ్ ను తొలగించి, దాదాపు 8 రోజులు నిరంతరంగా ఇంట్రావీనస్ ఇంజక్షన్ల సహాయంతో, ఇనొక్షన్ తగ్గించి, మోకాలు %వీ=×% తీయగా -లిగమెంట్ టేర్ కూడా జరిగిందని గుర్తించి,చికిత్స అందించారు. ఆపదలో వచ్చిన రోగి - ప్రాథమిక చికిత్సకు కూడా పనికిరాని ప్రభుత్వ ఆసుపత్రి ఏ పరిస్థితుల్లో ఉందో, ఇటీవలనే కలెక్టర్ రెండు సార్లు తనిఖీ చేసి సూచనలిచ్చినా,తీరు మార్చుకోని వైద్యులకు చికిత్స చేస్తే గాని, వారి ప్రవర్తనలో మార్పు రాదని బాధితురాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలకొద్ది ఇంటి పన్నులు వసూలు చేస్తూ కనీసం మట్టితో కూడా గుంతలు పూడ్చలేని దయనీయ స్థితిలో మునిసిపాలిటీ అధికారులు మిన్న కుండిపోవడం ప్రమాదాలతో ప్రాణం మీదకు వచ్చే పరిస్థితులు కల్పిస్తున్నారంటు ఆవేదన వ్యక్తం చేశారు." నేను రాను బిడ్డా -ఆ సర్కారు దావఖానకు" అనే నానుడికి జీవం పోసినట్లు కాకుండా, విద్యావంతుల జీవితాలతో కేవలం ఫస్ట్ ఎయిడ్ తోనే ఇలా బెంబేలెత్తే పరిస్థితులుంటే,ఆ హాస్పటల్ కు వచ్చే నిరక్ష్యరాస్యుల సంగతి ఎలా ఉంటుందోనని ఆలోచిస్తేనే ప్రశ్నార్థక పరిస్థితి. కాబట్టి ఈ ప్రభుత్వ ధావఖానాలో వైద్యులకే ముందు చికిత్సచేస్తే,వారు పేషెంట్ కు చేసే చికిత్స విలువలతో కూడి ఉంటుందని,అప్పుడే వారు వ ృత్తికి న్యాయం చేస్తూ ప్రాణాల్ని కాపాడుతారు.కాబట్టి తనకు జరిగిన ఈ ప్రాణ నష్టాన్ని మెడికల్ కౌన్సిల్ ద ృష్టికి తీసుకెళ్తానని, లీగల్ గా కూడా ముందుకెళ్తానని బాధితురాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# తెలంగాణలో తాత్కాలికంగా జీరో పాఠశాలలు మూసివేత?

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 24 హైదరాబాద్**



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఒక్కరు లేని జీరో ప్రభుత్వ పాఠశాలలను తాత్కాలికంగా మూసివేయ నున్నారు వాటిని ఈ విద్యా సంవత్సరం 2025 - 26 నుంచి ఏకీక ృత జిల్లా పాఠ శాలల విద్య సమాచారం (యూడైస్) గుణంకాల్లో చూపించరు ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కీలక నిరయం తీసుకుంది, రాష్ట్రంలోని సుమారు 1,400లకు పైగా పాఠశాల లను తాత్కాలికంగా మూసివేయనున్నారు. మరి ప్రభుత్వం ఎందుకు ఈ నిర?యం తీసుకుంది అంటే.. ఇవన్నీ జీరో పాఠశాలలు, అంటే వీటిల్లో ఒక్క విద్యార్థి అలానే ఉపాధ్యాయులు ఇద్దరూ లేరు. దీంతో ప్రభుత్వం వీటిని తాత్కాలికంగా మూసి వేయాలని నిరయించుకుంది.ప్రభుత్వం ఈ నిర?యం తీసుకోవడానికి ప్రధాన కారణం.. జీరో పాఠశాలల విషయంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. తెలంగాణలో అత్యధికంగా 2,245 జీరో పాఠశాలలు ఉన్నాయి. అయితే వీటిల్లో 1,441 పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్ల పోస్టులు రెండూ లేవు. మరో 600 స్కూళ్లలో విద్యార్థులు లేకపోయినా టీచర్ల పోస్టులు మాత్రం ఉన్నాయి. టీచర్లు, విద్యార్థులు రెండూ లేని 1,441 పాఠశాలలను ప్రస్తుతానికి మూసివేస్తారు.మిగిలిన 600 పాఠశాలలు, అలానే ఇతర శాఖల పరిధిలో ఉన్న మరో 200కు పైగా జీరో పాఠశాలలపై త్వరలోనే నిర?యం తీసుకోనున్నారు. అయితే ఆయా గ్రామస్థులు తమ పిల్లలను బడికి పంపిస్తామని కోరితే.. ఆ స్కూళ్లను వెంటనే తెరిచి టీచర్లను నియమిస్తామని విద్యాశాఖ అధికారి ఒకరు తెలిపారు.కేంద్ర విద్యాశాఖ.. ప్రతి విద్యా సంవత్సరం యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ లెక్కల ఆధారంగానే.. రాష్ట్రాల వారీగా పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచికను ప్రకటిస్తుంది. ఇందుకోసం ఆయా రాష్ట్రా ల్లో ఉన్న స్కూళ్ల సంఖ్య, ఉపాధ్యాయులు, విద్యార్థు ల వివరాలతో పాటుగా.. జీరో పాఠశాలలు, విద్యార్థి- ఉపాధ్యాయులు నిష్పత్తి వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని పీజీఐ స్కోర్ను నిరయి స్తారు. జీరో పాఠశాలలు ఎక్కువగా ఉంటే పీజీఐ స్కోర్ తగ్గుతుంది.దీన్ని ద ృష్టిలో ఉంచుకునే.. చాలా రాష్ట్రాలు జీరో స్కూళ్లను యూడైస్ గణాంకాల్లో చూపడం లేదు. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్లో 2024-25 యూడైస్ ప్రకారం 3,812 జీరో బడులు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ కు సమర్పించిన నివేదికలో వాటి సంఖ్యను 1,571గా చూపింది. అయితే తెలంగాణలో కూడా జీరో స్కూళ్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో.. ఈ అంశంలో ఇతర రాష్ట్రాల విధానాన్ని అనుసరించా లని రాష్ట్ర విద్యాశాఖ నిరయించింది.ఈ పాఠశాలలు ప్రస్తుతం పనిచేయడం లేదని (ఇన్ ఆపరేషనల్) చెప్పడమే సరైనదని అధికారులు అంటున్నారు. అయితే గ్రామస్తులు కోరితే.. ఈ స్కూళ్లను తిరిగి తెరుస్తామ ని.. గతంలో మారుమూల ప్రాంతాల్లో కూడా ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం 200 వరకు కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసిందని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈ నిర?యం వల్ల యూడైస్ గణాంకాల్లో తెలంగాణ పనితీరు మెరుగుపడు తుందని ఆశిస్తున్నారు.

# ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఘనంగా వైట్ కోట్ సెర్మనీ**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 24 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ వైద్య సేవలు అందించి గుర్తింపు పొందాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ సెర్మనీ బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా పలువురు వైద్య విద్యార్థులకు వైట్ కోట్ లు అందజేసి అభినందించారు. విద్యార్థులు వద్దకు వెళ్లి వారి ఆసక్తులు, భవిష్యత్ లక్ష్యాన్ని తెలుసుకొని వారితో చర్చించారు. వైద్య కళాశాలలో ఉన్న ఖాళీల భర్తీకి క ృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులకు సమాజంలో మంచి గౌరవం, గుర్తింపు ఉందని వివరించారు. రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు అన్ని పరీక్షల్లో ఉత్తీర?త సాధించాలని, జాతీయ స్థాయిలో జిల్లా కళాశాలకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి అంశాన్ని నేర్చుకోవాలని, భవిష్యత్ లో ఉన్నత



వైద్యులుగా గుర్తింపు పొందాలన్నారు. తాము ఎంచుకున్న విభాగంలో మంచి డాక్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్, సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# "కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి చేసుకుందాం".



**- ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి.**
**- ఆకునూరులో తొలి గ్రామ జనరల్ బాడీ సమావేశం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ఆకునూరు గ్రామ సమగ్ర అభివ ృద్ధికి పాలకవర్గం సహకారంతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్ అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ పాలకవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ ఎక్కడ కూడా తారతమ్యాలు లేకుండా గ్రామ అభివ ృద్దే ధ్యేయంగా వార్డు సభ్యులకు గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఒక్కొక్కరిగా బాధ్యత తీసుకొని గ్రామాన్ని మరింత అభివ ృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ కడారి పల్లవి-భాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి. హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్య, స్వర్గం రాజేష్ కుమార్ లు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులు అందించిన విప్, ఇంచార్జి కలెక్టర్

**రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ**

**మేకార్తి దినపత్రిక , డిసెంబర్ 24 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి.**



జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2023-24 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023- 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు.కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత, డీసీఓ రామక ృష?, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 గంభీరావుపేట మండల రిపోర్టర్**



గంభీరావుపేట గ్రామంలోని బరిగలగూడెం కు చెందిన ఈరగారి మురళి %ం/శీ% నరసయ్య,%ఖస్త్రవ 42ఎతీం,ఝర్: రాజ(ఢీఖ్రీఖ%) ఇంటి మరమ్మత్తుల కొరకు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో ఐదు లక్షలు అప్పు తీసుకున్నాడు , అది తీర్చలేక మరియు కూలి పని దొరకగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ బాధపడుతూ ఉండేవాడు, నిన్న సాయంత్రం 5 గంటలకు బెడ్ రూమ్ లోకి వెళ్లి పడుకున్నాడు సాయంత్రం 6 గంటలకు వెళ్లి డోర్ తీయగా లోపలి వైపు గడియ పెట్టుకొని ఉన్నది డోర్ గట్టిగా నెట్టగా డోర్ ఓపెన్ అయినది నా భర్త ఇంటి స్లాబ్ హుక్ కి నైలాన్ తాడు తొ ఉరి పెట్టుకుని చనిపోయి వేలాడుతున్నాడు. నా భర్త ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది చనిపోయినాడు అని భార్య ఈరిగారి దేవా %ఎ/శీ% మురళి ఫిర్యాదు ఇవ్వగ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పి. అనిల్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గంభీరావుపేట గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు.

**దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**



శాంతి, ప్రేమ, సేవా గుణానికి ఏసుక్రీస్తు ప్రతీక అని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ అన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందరరేగా క్రైస్తవ సోదర సోదరి మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా అన్నమ్మ నవజీవన్ మాట్లాడుతూ యేసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గము మానవాళికి ఆదర్శమన్నారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరి యాలని, ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయము చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తమ మతాన్ని ఆరాధిస్తూనే, ఇతర మతాలను గౌరవించాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ నవజీవన్ అన్నారు.

# సొంత డబ్బులతో వాటర్ ప్లాంట్ ను వినియోగంలోకి తెచ్చిన సర్పంచ్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



మండలంలోని రాంపూర్ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ లోని పనిముట్లు చెడిపోవడంతో.. వాటిని బాగు చేయించకుండా అధికారులు మూసివేశారు. దీంతో ప్రజలు మినరల్ వాటర్ తాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని నెలల నుంచి వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో రూ, లక్షల విలువైన యంత్రాలు సైతం దెబ్బ తినే ప్రమాదం ఉందని దానికి మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు సర్పంచ్ శెట్టే కొమురయ్య ద ృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ కొమురయ్య తమ సొంత డబ్బులు రూ, 50 వేలతో మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామస్థుల దాహాన్ని తీర్చారు. గ్రామ ప్రజల కోసం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తులు చేపట్టడం హర్షనీయమని గ్రామస్తులు కొమురయ్యను అభినందించి క ృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అభివ ృద్ధి చేయడంలో యువత ముందుండాలని సర్పంచ్ కొమురయ్య పిలుపునిచ్చారు.

# సర్పంచ్ కొమ్ము రవిని సన్మానించిన సందీప్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల



అన్నమ్మ.

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆకునూరు గ్రామ సర్పంచ్ గా కొమ్ము రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి కొమ్మురవిని ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్తాల యాదగిరి, శ్రీరామ్ వెంకటేష్, బుట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సయ్య సార్ లకు ఘనంగా సన్మానం

**- సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 24 గంభీరావుపేట

గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మ అక్క నర్సయ్య సార్ కు వచ్చిన మెజార్టే వారి సేవానిరతిని చాటి చెప్పిందని సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి పేర్కొన్నారు,రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా మల్లు గారి పద్మ నర్సయ్య సార్ తెలంగాణ రాష్ట్రంలోనే 2500 అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా బుధవారం సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి ఎల్లారెడ్డిపేట మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నందికిషన్ కార్యదర్శి మేఘి నర్సయ్య సీనియర్ ఆర్ఎంపి వైద్యులు వనం ఎల్లయ్య శాలువాలు కప్పి పుష్పగుచ్చాలిచ్చి ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే 2500 మెజార్టీతో మల్లు గారి పద్మ నర్సయ్య సర్ గెలుపొంది రికార్డ్ సాధించారని ఆయన నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువులు చదువు"కొని" స్థానికంగా ఉండి విద్యాసంస్థలను స్థాపించి ఎంతో మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దినారని ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, వరకు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పారని అదేవిధంగా



మండల కేంద్రంలో తన సొంత ఖర్చులతో వృద్ధుల అనాధ ఆశ్రమని నెలకొల్పి మరెంతో మందికి సేవలు అందిస్తున్నారని ఆయన సేవలను గంభీరావుపేట మండల ప్రజలతో పాటు మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు గుర్తించి సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీ తో సర్పంచిగా గెలిపించినారని నర్సయ్య సార్ ను పద్మక్కను గతంలో జెడ్పిటిసి, ఎంపీపీగా ఎంపీటీసీగా సర్పంచు గా నయా పైసా ఖర్చు పెట్టనియ్యకుండానే వారిని ప్రజలు గెలిపించారని ఆయన గుర్తు చేశారు, ప్రత్యర్థి పార్టీల వారు లక్షలు వెచ్చించినా ప్రజలు వారిని పక్కన పెట్టి నర్సయ్య సార్ ను పద్మక్కను గెలిపించినారంటే వారి సేవానిరతి అనేది ఎంత గొప్పదో వారికి వచ్చిన మెజార్టే చెప్పకనే చెబుతుందన్నారు, నర్సయ్య సార్ పద్మకు వచ్చిన మెజార్టీని ఈ ప్రాంతానికి చెందిన అమెరికాలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు అధ్యాయనం చేస్తున్నారన్నారు, అత్యధిక మెజార్టీతో గెలిచిన నర్సయ్య సార్ ను పద్మక్కను వారు అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు, గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని నర్సయ్య సార్ ను సర్పంచ్ పద్మక్క ను కోరారు,

# డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆస్తుల విలువ రూ.250 కోట్లు

**- ఏసీబీ వలకు చిక్కిన రవాణా శాఖ తిమింగలం**

మేకార్తి దినపత్రిక,

మహబూబ్‌నగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ, హైదరాబాద్ నగరంలోని బోయినపల్లిలో నివాసం ఉంటున్న ఎం.కిషన్ నాయక్ అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయన



ఇంటితో పాటు, నిజామాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో ఉన్న తన బంధుమిత్రుల ఇళ్లతో కలిపి 12 చోట్ల తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు అతనికి నారాయణఖేడ్ ప్రాంతంలో 31 ఎకరాలు, నిజామాబాద్ ప్రాంతంలో 10 ఎకరాలు, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న లహరి ఇంటర్నేషనల్ హోటల్లో 50% వాటా, రాయల్ ఓక్ ఫర్నిచర్ షాపుకు లీజుకు ఇచ్చిన 3000 గజాల వాణిజ్య స్థలం, కిలో బంగారు ఆభరణాలు, బ్యాంకు ఖాతాలో రూ. 1.37 కోట్ల నగదు, అశోక్ టౌన్ షిప్‌లో రెండు ఫ్లాట్లు, 4000 గజాల స్థలంలో పాలి హౌస్ ఉన్నట్లు గుర్తించామని తెలిపిన ఏసీబీ డీజీ చారుసిన్హా కిషన్ నాయక్ బంధువుల ఇంట్లో దొరికిన ఆస్తి పత్రాలన్నీ స్వాధీనం చేసుకుని, ఆయన ఆస్తులు రూ.250 కోట్లు ఉంటాయని వెల్లడించిన ఏసీబీ అధికారులు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు.

**సంఘ సేవకులు అందే అమల విజయ్ కుమార్.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు సంఘ సేవకులు అందే అమల విజయ్ కుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

వారు మాట్లాడుతూ ప్రేమ శాంతి ఆనందం మరియు ఆశను పంచుతాయి ఏసుక్రీస్తు జననాన్ని స్మరించుకుంటూ కుటుంబము స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని కోరుకుంటూ ఉంటాయి. సరళమైన క్రిస్మస్ శుభాకాంక్షలు నుండి మీ జీవితం ఆనందంతో నిండిపోవాలి వంటి భావోద్వేగ సందేశాల వరకు అనేక రకాలు ఉన్నాయి ఇవి మన హృదయాలను తెరచి మంచిని పంచమని ప్రోత్సాహిస్తాయి అని అన్నారు.

# అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు రాణించాలి

**- రాజకీయంగా అభివృద్ధి సాధించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్**

**- ఎన్నికల బరిలో నిలిచిన బేడ బుడగ జంగాల అభ్యర్థులకు ఆత్మీయ సన్మానం**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 ,,సిరిసిల్ల : జిల్లా ప్రతినిధి.

బేడ బుడగ జంగాలు అనాదిగా అణిచివేతకు గురయ్యాయని, ప్రస్తుత సమాజంలో సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలు ముందుండి రాణించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్క రాజేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో సుమారు 50 మంది బేడ బుడగ జంగాల కులానికి చెందిన అభ్యర్థులు పోటీ చేయగా గెలిచినా, ఓడిన అనే తారతమ్యం లేకుండా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బేడ బుడగ జంగాల కమిటీ నాయకులు డొక్కా రాజేష్, హనుమంతు ఆధ్వర్యంలో

ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎన్నికల్లో పోటీలో నిలిచిన 50 మంది బేడ బుడగ జంగాల అభ్యర్థులకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం డొక్క రాజేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి బేడ బుడగ జంగాలకు చెందిన కులస్తులు సుమారు 50 మంది ఎన్నికల పోటీలో ఉత్సాహంగా నిలిచారని అన్నారు. గెలిచిన, ఓడినప్పటికీ ఉత్సాహంగా ఎన్నికల్లో బరిలో నిలవడం పట్ల వారిని అభినందించారు. ఇదే విధంగా రానున్న ఎన్నికల్లో సైతం బేడ బుడగ జంగాలు అవకాశం వచ్చిన చోట బరిలో నిలవాలని, బరిలో నిలిచిన బేడ బుడగ జంగాల అభ్యర్థులను గెలిపించడం కోసం తోటి బేడ బుడగ జంగాల కులస్తులు ముందుండి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం కూడా బేడ బుడగ జంగాల అభ్యున్నతికి కృషి చేయాలని, అన్ని రంగాల్లో బేడ బుడగ జంగాలకు సముచిత న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విభూది హన్మంతు, అనరాశి జలంధర్, చింతల రంగయ్య, వానరాశి అశోక్, చింతం శంకర్, చింతం పోశెట్టి, కడమంచి శేఖర్, మ్యాకల మహేష్, విభూది రవి, అనరాశి రమేష్ తదితరులున్నారు.

# శ్రమదాన కార్యక్రమం



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రసులాబాద్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం చేయడం జరిగింది గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం భవనం పైన చెత్తను మొత్తం శుభ్రం చేయడం జరిగింది. మరియు గ్రామ దేవత అయిన దుర్గమ్మ గుడి దగ్గర శ్రమదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలు ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌధూర్ మంజుల లక్ష్మి శ్రీకాంత్ పరశురాములు మరియు గ్రామ ప్రజలు శ్రీనివాస్ ఐలేని భాను స్వామి మహిపాల్ నాగరాజ్ సంతోష్ అనిల్ నరేష్ కనకయ్య అజయ్ గ్రామ సిబ్బంది రాజు యాదయ్య గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు. కాలేదు

మేకార్తి దినపత్రిక,

టీజీ : ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దుపై కొంత గందరగోళం నెలకొంది. కొత్తగా ఏర్పడిన పంచాయతీలు, మండలాలు 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రత్యేక అకౌంట్ ఓపెన్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం మెమో ఇచ్చింది. పంచాయతీ కార్యదర్శి/ఎంపీడీవో, సర్పంచ్/ఎంపీపీ డిజిటల్ సంతకాలతో పేమెంట్స్ జరుగుతాయని పేర్కొంది. అయితే అధికారుల, మీడియా గ్రూపుల్లో ఇది ఉపసర్పంచ్లకు చెక్ పవర్ రద్దుగా ప్రచారమైంది. వాస్తవానికి ఉపసర్పంచ్ చెక్ పవర్ తొలగించలేదు.

# బిజెపి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు మరియు భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల అధ్యక్షులు రెడ్డవేని గోపి గంభీరావుపేట మండలం నాగం పేట సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి పొన్నాల పల్లె సర్పంచ్ మహేష్ ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య మరియు వివిధ గ్రామాల ఉప సర్పంచులు మరియు వార్డు మెంబర్లను సన్మానించినారు

# " హ్యాపీ క్రిస్మస్... మేరీ క్రిస్మస్...."

**- జనగామ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు...**

**- ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

# బిజెపి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు మరియు భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల అధ్యక్షులు రెడ్డవేని గోపి వారిని సన్మానించినారు

# కుడి కాలువకు నీటి విడుదల

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండలంలో ని నర్మల ఎగువ మానేరు కుడి కాలువ నుంచి బుధవారం నీటి విడుదల చేశారు రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు డి ఈఈ నర్సింగ్ ఏఈఈ ప్రశాంత్ గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మ లింగన్నపేట సర్పంచ్ ఎల్లయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఇరిగేషన్ అధికారులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# సంగారెడ్డి ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవ ఏర్పాట్ల పై వక్ఫ్ బోర్డు, మున్సిపల్, విద్యుత్ అధికారులు, మైనార్టీ నాయకుల తో జగ్గారెడ్డి సమీక్ష సమావేశం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**

వచ్చే నెల జనవరి 9,10,11 వ తేదీలలో జరగనున్న ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఫతేఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన...ఉర్సు సందర్భంగా ఫతే ఖాన్ దర్గా తో పాటు పరిసరాలు అంతటా, నాల్సాబ్ గడ్డ నుండి పాత బస్టాండ్ వరకు, జేసీ ఇంటి నుండి ఫతే ఖాన్ దర్గా వరకు, కోర్టు నుండి నాల్సాబ్ గడ్డ వరకు, ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఓల్డ్ ఆర్డీవో ఆఫీస్ వరకు పూర్తిగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచన.. రాబోయే ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల కోసం ఏర్పాట్ల పై సమీక్ష....... హిందూ , ముస్లిం, క్రిస్టియన్ల పండుగలు ఏవైనా నేను నాన్ పొలిటికల్ గా పాల్గొంటాను, నా సహకారం అందిస్తాను... కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి, నేను సంగారెడ్డి పట్టణానికి చెందిన వాడిని కాబట్టి ఇక్కడకు వచ్చాను.... ఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాట్లు జరుగుతాయి. వారికి నా సహకారం ఉంటుంది.... అనధికారికంగా నేను ఏం చేయాలో చేస్తాను, అధికారికంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు పక్కా గా జరగాలి... ఉర్సు సందర్భంగా ఫతే ఖాన్ దర్గా తో పాటు పరిసరాలు అంతటా, నాల్సాబ్ గడ్డ నుండి పాత బస్టాండ్ వరకు, జేసీ ఇంటి నుండి ఫతే ఖాన్ దర్గా వరకు, దర్గా ఉన్న కాలనీ లో పూర్తిగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచన... లైటింగ్, టెంట్, సౌండ్ జెనరేటర్, పెయింటింగ్, మొబైల్ టాయిలెట్స్ కావాలని కోరిన ఉత్సవ కమిటీ నాయకులు... లైటింగ్, టెంట్, సౌండ్ లాంటి ఏర్పాట్లు మున్సిపల్ అధికారులు చేస్తారని పెయింటింగ్ తో పాటు మూడు నుండి నాలుగు వేల మందికి భోజన ఏర్పాట్లు తన స్వంత ఖర్చులతో చేస్తానని తెలిపిన జగ్గారెడ్డి...మంత్రి దామోదర, ఇంఛార్జ్ మంత్రి వివేక్, స్థానిక ఎంపి, స్థానిక ఎమ్మెల్యే కు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కి అధికారికంగా ఆహ్వానాలు అందించాలని వక్ఫ్ బోర్డు




అధికారులకు సూచన.... జనవరి నెల 6 వ తేదీ వరకు ఏర్పాట్లు అన్ని పూర్తి కావాలని . 6 వ తేదీన తాను విజిట్ చేస్తానని, అప్పటివరకు ఏర్పాట్లు పూర్తి కావాలి....దర్గా లో తొలగించిన సేవ చేసే ఇద్దరు వ్యక్తులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ కు సూచించిన జగ్గారెడ్డి ...ఫతే ఖాన్ దర్గా కు పర్మినెంట్ సౌకర్యాలు ఎం కావాలో ఒక డిజైన్ తయారు చేయండని అధికారులు, దర్గా కమిటీ కి సూచించిన జగ్గారెడ్డి .... సంగారెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు వినతి పత్రం ఇచ్చి , అప్పుడే నిధులు విడుదల చేయిస్తానని తెలిపిన జగ్గారెడ్డి... ఫతే ఖాన్ దర్గా తో పాటు సిఎస్ఐ చర్చ్, వైకుంఠ పురం, మహేశ్వర శర్మ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం కు సైతం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భం లో నిధులు ఇప్పిస్తానని తెలిపిన జగ్గారెడ్డి... సంగారెడ్డి ఫతే ఖాన్ దర్గా, సదాశివ పేట మహబూబ్ భాష దర్గా కమిటీ లు త్వరలో నియమించుమని సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి, వక్ఫ్ బోర్డు చైర్మెన్ అజ్మతుల్లా కు చెప్పానని, త్వరలో నియామకాలు పూర్తవుతాయని స్పష్టం చేసిన జగ్గారెడ్డి

# సహకార సంఘాల ఎన్నికల రద్దుతో రైతులకు తీరని అన్యాయం

**- ప్రజాస్వామ్య హక్కులు కాలరాసి రైతుల ఐక్యతను చెదరగొడుతున్న ప్రభుత్వం:**
**- తెలంగాణ రైతు సంఘం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**



రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలను రద్దు చేసి నామినేట్ పోస్టుల విధానాన్ని అమలు చేయడం వల్ల నిజమైన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇది రైతుల ప్రజాస్వామ్య హక్కులపై నేరుగా దాడి చేసే నిర్ణయమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. గీసుకొండ మండలం ఊకల్ సహకార సంఘం వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో ఆయన మాట్లాడుతూ 1964లో రైతులను బలపరచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం, దేశానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయని, ఆ మూల స్ఫూర్తినే నేటి ప్రభుత్వ నిర్ణయాలు నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ఊకల్ హావేలి సహకార సంఘం 1980లో 13 గ్రామాలతో ప్రారంభమై, రైతుల ఐక్యతతో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. అద్దె భవనంతో మొదలైన సంఘం, రైతుల కృషితో 10 ఎకరాల భూమి కొనుగోలు చేసి సొంత భవనం నిర్మించడంతో పాటు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు, పంట నిల్వ కోసం 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు, పత్తి ప్రాసెసింగ్‌కు జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేసి రైతులకు నేరుగా లాభం చేకూర్చిందన్నారు. పంట కొనుగోళ్లలో వచ్చిన లాభాలను బోనస్‌గా రైతులకే పంచడం, రుణాలు అందించడం ద్వారా 1992 వరకు రాష్ట్రస్థాయిలో అవార్డులు కూడా పొందిందని తెలిపారు. అయితే, కొంతమంది రాజకీయ నాయకుల జోక్యం, నామినేట్ పాలన వల్ల నేడు ఈ సహకార సంఘాల ఉనికే ప్రమాదంలో పడిందని, దీని వల్ల రైతులకు సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ద్వారా తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కును రైతుల నుంచి లాక్కోవడమే అసలు అన్యాయం అని స్పష్టం చేశారు. వ్యవసాయ మార్కెట్ల మాదిరిగా సహకార సంఘాల్లోనూ నామినేట్ పోస్టుల విధానం కొనసాగితే నిజమైన రైతులు నిర్ణయ ప్రక్రియ నుంచి పూర్తిగా తప్పించబడతారని, ఇది రైతులను యూనిట్‌గా లేకుండా చేసే కుట్ర అని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలనే అనుసరిస్తోందని విమర్శించారు. కావున, నామినేట్ పోస్టుల విధానాన్ని వెంటనే ఉపసంహరించుకుని, రైతులు యూనిట్‌గా ఏర్పడిన డివిజన్లను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా, వ్యవసాయంపై ఆధారపడి జీవించే నిజమైన రైతులకే సహకార సంఘాల్లో ప్రాతినిధ్యం కల్పిస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పష్టంగా కోరింది.

# ఘనంగా MDR యునైటెడ్ క్రిస్మస్ కారోల్స్ ఈవెనింగ్- 2025

***క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, MDR ఫౌండేషన్ కోఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన MDR యునైటెడ్ క్రిస్మస్ కారోల్స్ ఈవెనింగ్ 2025 కార్యక్రమం అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక ఉత్సాహం మరియు సామాజిక ఐక్యత సందేశాలతో విజయవంతంగా ముగిసింది.***

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని 24 చర్చిలకు చెందిన పాస్టర్లు మరియు వారి బృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలిపారు. వివిధ చర్చిల నుంచి వచ్చిన బృందాలు అందించిన హృదయాన్ని తాకే క్రిస్మస్ కారోల్స్, సందేశాత్మక ప్రసంగాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు వేడుకకు అదనపు వైభవాన్ని చేకూర్చాయి. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, త్యాగం మరియు సోదరభావానికి ప్రతీక అని, మతాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేసే శక్తి ఇలాంటి కార్యక్రమాలకే ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలందరికీ మెర్రీ క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం పాస్టర్లు మాద్రి పృథ్వీరాజ్ గారిని ఘనంగా సన్మానించి, సామాజిక సమైక్యత కోసం ఆయన చేస్తున్న



సేవలను ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ఐక్యతా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్టింగ్, క్రిస్మస్ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లకు శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ప్రజలు, చర్చ్ ప్రతినిధులు మాద్రి పృథ్వీరాజ్ గారిని హర్షాతిరేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా యునైటెడ్ క్రిస్మస్ కారోల్స్ ఈవెనింగ్ %-% 2025, మతాలకు అతీతంగా ప్రేమ, శాంతి, ఐక్యత సందేశాన్ని ప్రజల్లో బలంగా ప్రతిధ్వనింపజేసిన విశిష్ట కార్యక్రమంగా నిలిచింది.

# బాబోయ్ చలి.. కోహీర్లో 7.4 డిగ్రీలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**

సంగారెడ్డి జిల్లాలో గత 17 రోజులుగా అత్యంత ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. తాజాగా కోహీర్ మండలంలో 7.4 కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు ప్రకటించారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు పొద్దున్నే బయటకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటల తర్వాత కూడా రోడ్లపైకి రాలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఉదయం పొగ మంచు కమ్ముకపోవడంతో వాహనదారులు బాదలు వర్ణనాతీరం.



# మంత్రి సమక్షంలో జరిగిన 10 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**

ఈరోజు10వ మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఆయన క్రిస్టమస్ వేడుకల్లో భాగంగా జోగిపేట శ్రీరామ ఫంక్షన్ హాల్ లో జన్మదిన కార్యక్రమం జరిగింది



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు. పట్లోళ్ల శ్రీనివాస్ సుధీర్.బాబా ఆకుల నందు. మోదిన్ రాజు కుమ్మరి సుధాకర్ ఎర్రగొల్ల రాం చందర్ పోచయ్య మహేష్ శ్రీనివాస్ అలాగే కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# హనుమకొండలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కార్యాలయ ప్రారంభం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**

హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా నేషనల్ పార్టీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు ఎండి షాహిద్ ఖాన్ హాజరై కార్యాలయాన్ని




ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో రామకృష్ణ, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుంగ జ్యోతి, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుంగ జ్యోతి మాట్లాడుతూ సమాజంలో కుల, మత భేదాలు లేకుండా పేదలు, నిరుపేదలు, ఇల్లు, తిండి లేక ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలవడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిమిత్తం వెళ్లినప్పుడు ప్రజలకు సకాలంలో సేవలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అలాంటి సమస్యల్లో ఉన్న వారికి న్యాయం చేకూర్చేందుకు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. భూవివాదాలు, ఎంఆర్వో కార్యాలయ సమస్యలు గానీ, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఇబ్బందులు గానీ ఎదురైతే కార్యాలయానికి సమాచారం అందించాలని ప్రజలను బుంగ జ్యోతి కోరారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా ముగిసింది.

# చిన్న వయసులో వార్డు సభ్యునిగా ఎన్నికైన ఇటికల సూర్యం..

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**



బీబీపేట్ మండలం తుజాల్ పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో చిన్న వయసులో వార్డు సభ్యునిగా ఎన్నికైన ఇటికల సూర్యం. యువత రాజకీయలలో కి రావాలి అనే తన ఆలోచన ఎది ఏమైనా సరే అని భయాన్ని వదిలేసి ముందు అడుగు వేసి గ్రామంలో ఉన్న యువతకి ఆదర్శంగా నిలిచాడు తుజాల్ పూర్ గ్రామ పంచాయతీ ఏర్పడ్డ నాటి నుండి అతి పిన్నా వయసులో వార్డు సభ్యునిగా గెలిచినా మొదటి వ్యక్తి. తను మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు నేను ఎప్పుడు ప్రజల పట్ల నా యువత పట్ల బాధ్యతగా ఉంటానని అంతఃకరణ శుద్ధితో అంబేద్కర్ స్ఫూర్తి తో నడుచుకుంట అని తెలిపారు.

# రాష్ట్ర రెవెన్యూ డిపార్ట్మెంట్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా

**- ఎండీ రియాజుద్దీన్ ఎన్నిక**
**- గీసుగొండ ఎమ్మార్రోకు శుభాకాంక్షలు**



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ డిపార్ట్మెంట్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా గీసుగొండ ఎమ్మార్రో ఎండీ రియాజుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ శాఖలో అనేక క్లిష్ట సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తూ, ప్రజలకు న్యాయమైన సేవలందిస్తూ మంచి అధికారిగా గుర్తింపు పొందిన ఎండీ రియాజుద్దీన్, మండల ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తూ తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన, రాష్ట్ర స్థాయిలో కూడా రెవెన్యూ శాఖకు మరింత ఉన్నత సేవలు అందిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండీ రియాజుద్దీన్ ని పూల మొక్కతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి, 15వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్, మొగిలిచర్ల గ్రామ అధ్యక్షులు బెజ్జాల కుమారస్వామి, మంద కోదండపాణి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్రలు: ఎంసీపీఐ (యు)

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఎంసీపీఐ (యు) డిమాండ్ చేసింది. గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామంలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రాం బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి మాట్లాడుతూ, ఉపాధి హామీ పని దినాలను కనీసం 125 రోజులకు పెంచాలని, వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయాలని కోరారు. వెంటనే బిల్లును రద్దు చేసి పథకానికి పూర్తి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ (యు) నాయకులు, మహిళా సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జల్లి రావికుంట చెరువు విస్తీర్ణం సర్వే చేసి, హద్దులు ఆధారాలు కోర్టుకు పంపాలి

**– ప్రభుత్వ అధికారులకు ఇయరింగ్ పంపిన లోకాయుక్త ధర్మాసనం..**

**– సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి..**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ శివారు రావికుంట చెరువు విస్తీర్ణం సర్వే హద్దులు డివిజన్ సర్వే చేసి పూర్తి ఆధారాలు కోర్టుకు పంపాలని ఉత్తర్వులు జారీ చేసిన లోకాయుక్త. గతంలో రావికుంట చెరువు ఆక్రమణకు గురవుతుందని లోకాయుక్త ను ఆశ్రయించిన వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి ఫిర్యాదుతో ఇయరింగ్ లో లోకాయుక్త ధర్మాసనం తీర్పునిచ్చింది. జల్లి రావికుంట చెరువు విస్తీర్ణం సర్వే హద్దులు డివిజన్ సర్వే చేసి పూర్తి ఆధారాలు కోర్టుకు పంపాలని ఉత్తర్వులు జారీ చేయాలని లేఖ ద్వారా ప్రభుత్వ అధికారులకు తెలపడం జరిగిందినీ ఆయన తెలిపారు.

# జీవాలకు నట్టల నివారణ మందు తాగించాలి..!

**– సర్పంచ్ కొత్తూరు శ్రీకాంత్.**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24





సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం పైడిగుమ్మల గ్రామంలో సర్పంచ్ కొత్తూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి జీవాలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకదారులు తప్పనిసరిగా తమ జీవాలకు నట్టల నివారణ మందులు తాగించాలని సూచించారు. పశువైద్య అధికారులు ఓ ఎస్ కె బిచ్చయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా సంవత్సరానికి రెండు సార్లు నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తుందని, సన్న జీవాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంవత్సరానికి గొర్రెలు, మేకలకు నాలుగు సార్లు డివర్మింగ్ మందులు తాగించడం వలన జీవాలు ఆరోగ్యంగా ఉండి, త్వరగా బరువు పెరగడంతో పాటు ఆరోగ్యమైన పిల్లలు పుడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు ఎల్ ఎస్ ఏ అనురాధ, ఓ ఎస్ కె బిచ్చయ్య,ఓ ఎస్ శోభారాణి గ్రామ పెద్దలు, రైతులు, గొర్రెలు మేకల పెంపకదారులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం.సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి '

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



రామచంద్రాపురం మండలం కొల్లూరులోని గాడియం పాఠశాలలో వచ్చే జనవరి 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న 'దక్షిణ భారత సైన్స్ ఫెయిర్' ఏర్పాట్లను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ పరిశీలించారు. ప్రాంగణంలోని వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సైన్స్ ఫెయిర్కు వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎక్కడా లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఆరోగ్య మహిళ క్లినిక్ సేవలను మహిళలు వినియోగించుకోవాలి

**– డీఎంహెచ్వో డా. ఎ. అప్పయ్య**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24

ఆరోగ్య మహిళ క్లినిక్‌లో అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ ఎ. అప్పయ్య సూచించారు. ఈ మేరకు ఆయన ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్లినిక్‌కు వచ్చిన మహిళలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. మహిళలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ, ఎలాంటి సమస్యలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇక్కడి నుంచి రిఫర్ చేసిన కేసులకు తప్పనిసరిగా ఫాలోఅప్ సేవలు అందించాలని ఆదేశించారు. క్లినిక్ రికార్డులను పరిశీలించిన డీఎంహెచ్వో, ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 1,560 మంది మహిళలను పరీక్షించగా, 350 మందికి అవసరమైన పరీక్షలు నిర్వహించగా, 82 మందిని రిఫర్ చేసినట్లు తెలిపారు. రిఫర్ అయిన 82 మందికి తగిన ఫాలోఅప్ సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అలాగే మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహిస్తున్న సర్వే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు లెప్రసీపై అవగాహన కల్పిస్తూ, స్పర్శ లేని మచ్చలు ఉన్నవారిని గుర్తించి పరీక్షలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, డాక్టర్ పుష్పలీలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# జనవరి 1న ఎన్సీపీ జెండా ఆవిష్కరణ

**– ఘనంగా రౌండ్ టేబుల్ సమావేశం**

**– 10 జిల్లాలు 46 మండలాల కమిటీలు ఏర్పాటు**

**– ఎన్సీపీ పార్టీ హైకమాండ్‌కు ప్రతిపాదనలు**

**– భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన**

**– తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్సీపీ బలోపేతం**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24

ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, సరోజినాపురం లోని మద్దిశెట్టి నివాసంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నిర్మాణం, పార్టీ సిద్ధాంతాలు, గ్రామస్థాయి నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు, మండల కమిటీలు, జిల్లా కమిటీల రూపకల్పనపై విస్తృతంగా చర్చించారు. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేసిన 10 జిల్లా కమిటీలు మరియు 46 మండల కమిటీల వివరాలను కేంద్ర ఎన్సీపీ పార్టీ కార్యాలయం, న్యూఢిల్లీకి పంపించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, హనుమకొండ, రంగారెడ్డి, సూర్యాపేట, నల్గొండ తదితర జిల్లాలకు చెందిన పార్టీ క్యాడర్ పాల్గొన్నారు. ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ నాయకత్వంలో, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు అజిత్ దాదా ఆశీస్సులతో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎన్సీపీ పార్టీని బలోపేతం చేయాలని మద్దిశెట్టి సామేలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనక రామదాసు, పుట్టబంతి హరిబాబు, ఊకే ఎంకన్న, సూరే సీతారాములు, పలగాని శ్రీనివాస్ గౌడ్, కిన్నెర రామకృష్ణ, ఈదుల రవి, బానోతు శీనన్న, కొంటె కృష్ణ, పేరం మచ్చగిరి, సోయం వెంకటేశు, బిర్రు సామేలు తదితరులు పాల్గొన్నారు. జనవరి 1న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 46 మండలాలు మరియు 10 జిల్లాల్లో ఎన్సీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని మద్దిశెట్టి సామేలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు మద్దిశెట్టి సామేలు ఎన్సీపీ పార్టీ ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్




# కాటాపెరం హైస్కూల్ లా గణిత దినోత్సవం,,!!

**– ముగ్గ పోటీలలో టెన్త్ ,,సిక్స్ స్తు విద్యార్థులు విజేతలు,,**

**– 6 లా తిరువాయిముడి నందిక ప్రథమ బహుమతి,,**

**– టెన్త్ లా**

**– మిగతా విద్యార్థులకు కన్సోలే షన్ బహుమతులు,,**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24






పిట్టకొంచె కూతగణం అనేచందంగా విద్యార్థులు చిన్నవయస్సులోనె ముగ్గులపోటీలా టాఫర్లుగా నిలవడం అందరిని ఆశ్చర్యపరచింది, మండలంలోని కాటాపురం హైస్కూల్ లో గణితదినోత్సవం నిర్వహించారు, 6 క్లాస్ నుంచి 10 క్లాస్ విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు, ఈపోటీలలో 6 క్లాస్ చదువుతున్న తిరువాయిముడి నందిక వేసిన రంగు రంగుల ముగ్గు పరశీలకులు, చూపరులను ఆకట్టుకుంది ముగ్గులపోటీలా ప్రతిభ చూపిన నందికను ఉపాధ్యాయులు అభిందించారు స్నేహితులు హ్యాట్సాప్ చేప్పారు నందిక ఆనందానికు అవదుల్లేవు ,ప్రథమబహుమతికి ఎంపికచేశారు 10 వతరగతిలా ముగ్గులు వేసిన వారిలా ఒకరికి ప్రథమబహుమతిని ఎంపికచేశారు, ఈక్రమంలా ఈ గణిత దినోత్సవం పండుగ వలెనె నిర్వహించారు, ఈరోజంతా ప్రతిభవంతులకు పోటీల నిర్వహన చేయడమె సరిపోతుంది హైస్కూల్ ఉపాద్యాయులంతా ఈపోటీలనిర్వహన లా నిమగ్నమైనారు, మండలంలోనె గణిత దినోత్సవం పెద్ద ఎత్తున జరుపడం ఈహైస్కూల్ లొజరుగడం ఎంతొకృషి ఉంటుంది, హెడ్మాస్టర్ సూచనలు ఆదేశాల మేరకు ఉపాద్యాయులు గణితదినోత్సవాన్ని నిర్వహించి ప్రతిభపోటీలను నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది, విద్యార్థుల మెధసుకు ఇంకాస్త పదును పెట్టినట్లుగా ఈ ప్రతిభపోటీలు దోహద పడుతున్నాయి, ఈ ముగులపోటీలు విద్యార్థుల ప్రతిభను పెంచాయి మండల స్తాయిలో కూడ నిర్వహిస్తె భాగుంటుందని తల్లిదండ్రులు అంటున్నారు,కాటాపురం హైస్కూల్ కు జిల్లాస్తాయిలో కీర్తి,ప్రతిష్టలు ఉన్నాయి,

# సింగరేణి ఆవిర్భావ వేడుకలపై నిధుల లేమి పేరుతో యాజమాన్యం చిన్నచూపు

**– కార్మికుల పొట్టకొడుతూ కాంట్రాక్టర్లకు దోచి పెడుతున్న సింగరేణి యాజమాన్యం**

**– జీఎం ఆఫీసులో వెలవెల బోయిన వేడుకలు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24

సింగరేణి యాజమాన్యం గతంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ వచ్చిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, ఈ సంవత్సరం 137వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరపకపోవడాన్ని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నాయి.
గతంలో మాదిరిగా డివిజన్లకు అవసరమైన నిధులు కేటాయించకుండా, కేవలం జీఎం ఆఫీస్ నాలుగు గోడల మధ్య మాత్రమే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను పరిమితం చేయడం యాజమాన్యపు కార్మిక వ్యతిరేక విధానానికి నిదర్శనం. వేలాది కార్మికుల త్యాగాలతో ఎదిగిన సింగరేణి చరిత్రను ఈ విధంగా చిన్నచూపు చూడటం సమంజసం కాదు. ఈ తప్పుడు నిర్ణయాన్ని నిరసిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్లలో బ్లాక్ బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రత్యేకంగా 2 ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల కార్మికులు ఈ నిరసనను ఏకతాటిపై నిలబడి విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాం. కార్మికుల ఐక్యత, చైతన్యం మరోసారి యాజమాన్యానికి గట్టి సందేశం ఇచ్చింది. సింగరేణి యాజమాన్యం ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే సవరించుకోవాలని, అలాగే సింగరేణి సంస్థను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పనంగా సంపద దోచి పెట్టే విధానాన్ని ఇకపై కొనసాగించకూడదని రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే వసూలు చేయాలని స్పష్టంగా హెచ్చరిస్తున్నాం. కార్మికుల గౌరవం, సింగరేణి సంప్రదాయాలు, చరిత్రను కాపాడేందుకు మరియు కొత్త మైన్స్ సాధన కొరకు భవిష్యత్తులో మరింత తీవ్రమైన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందుకూరి రాజారత్నం, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శిలు శ్యామ్సన్, గంధం సాంబశివరావు, రాష్ట్ర నాయకులు బుర్ర తిరుపతి, పిట్ కార్యదర్శిలు, మోట పలుకుల మహేందర్, సెగ్గం శంకర్, బొంత రాజు, కుమారస్వామి, నారాయణ, రాజశేఖర్, మహేందర్, నాగుల శ్రీనివాస్, శ్రీకాంత్, కొండ్ర సత్యనారాయణ,పుల్లయ్య, రాజేష్ , వెంకటేష్, మనోహర్, కిషోర్, అగ్గు శ్రీనివాస్, చొప్పరి శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పం:
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రతి కుటుంబం ఆర్థిక పురోగతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం గీసుగొండ మండలం నంద నాయక్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు, ఇండిపెండెంట్ సర్పంచ్ భూక్య వీరేందర్, ఉప సర్పంచ్ భూక్య రాము తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ ఐక్యంగా గ్రామాల అభివృద్ధికి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధంగా ఉందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా పరకాల డైరీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాంకుడోతు మంజుల, వాంకుడోత్ రాజు, భూక్య రాజు, భూక్య సుజాత, బదావత్ బద్రు, బదావత్ సునీత, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బదావత్ బాలోజీ, సుధాకర్ నాయక్, రమేష్, శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాచాపూర్ మహిళకి రక్తదానం చేసిన యువకుడు..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24




అన్ని ధానాల కన్నా అన్నదానం గోప్పది, అన్నదానం కన్నా రక్తదానం గోప్పది. అన్నదానం చేస్తే ఒక పూట కడుపునిండుతుంది అదే రక్తదానం చేస్తే మనిషికి పునర్జన్మను ఇస్తుంది. అని నమ్మే వ్యక్తులు జిల్లా రక్తదాతల సేవా సమితి సభ్యులు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన తోగరి అశ్విని అనే మహిళకు రక్తం అత్యవసరం ఉందని వారి కుటుంబసభ్యులు ముదాం శ్రీధర్ కి ఒక ఫోన్ చేయగానే నేను ఉన్నానని చెప్పి తన స్నేహితుడు,తోటి ఉపాధ్యాయుడు స్వామి సహకారంతో వారికీ కావాల్సిన బి పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతను జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ అభినందించడం జరిగింది ఈ సందర్బంగా రక్తదాతల సేవా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా, ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే ఈ 666620006,9848687025 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింలు,ప్రసాద్, ప్రశాంత్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో రిక్షాల ద్వారా సురక్షితంగా గమ్యాలకు చేర్చాలి..

- ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- రోడ్ ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించాలి
- ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- విద్యార్థులు పాఠశాలలకు ఎలా వస్తున్నారో ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి
- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో యువత, విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించాలని మంగళవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ట్రాన్స్ పోర్ట్ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలో ఆటో రిక్షాల ద్వారా ప్రయాణించే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారికి కీలక సూచనలు చేశారు. ఆటో రిక్షాలలో పెద్దవారు ముగ్గురికి మించి ప్రయాణించరాదని, అలాగే పిల్లలు ఆరుగురికి మించి ఎక్కించకూడదని స్పష్టం చేశారు. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆదేశించారు. ఆటో నడుపుతున్న సమయంలో డ్రైవర్ పక్కన ఎవరూ కూర్చుని ప్రయాణించరాదని హెచ్చరించారు. నిర్దేశించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, అవసరమైన ధ్రువపత్రాలు లేకపోయినా సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని గమనించాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు ఎలా వస్తున్నారు తెలుసుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి భద్రత నియమాల అమలుకు రవాణా శాఖకు సహకరించాలని కోరారు.

# పి ఆర్ టీ యూ టీ ఎస్ ఖమ్మంజిల్లా కార్యదర్శిగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు కోటయ్య

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రాతినిధ్యం వహిస్తున్న పి ఆర్ టీ యూ టీ ఎస్ సంఘ సర్వసభ్య సమావేశం మండల కేంద్రమైన వి ఎం బంజర హైస్కూల్లో జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా శేఖర్ రంగారావు హాజరై సంఘ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు జిల్లా మాజీ అధ్యక్షులు వై వి పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో సంఘ కార్యకలాపాల విస్తరణలో భాగంగా టేకులపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ముత్తబోయిన కోటయ్య యాదవ్ ను జిల్లా కార్యదర్శిగా ప్రకటించారు సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘ విధానాలతో ముందుకు సాగుతామని కోటయ్య తెలిపారు జిల్లా కార్యదర్శి పదవికి ఎన్నికైన కోటయ్యను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ బి రూపస్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్ మహేష్ తదితరులు అభినందించారు

# ప్రజా సమస్యలపై,,, పెద్దదిక్కు గ సర్పంచు,,!!

- కొత్తసర్పంచు ప్రవళిక- గున్నుకి సమస్యలతో స్వాగతం,,,
- నర్సింగాపురం ప్రధాన రోడ్డుపై గుంతకు మరమ్మత్తులు,,
- ఆరవ వార్డు నల్లావద్ద గుంత మరమ్మత్తులు,,
- కొత్తగా ఎన్నికైన మరుసటిరోజె ప్రజాసమస్యలపై దృష్టి,

మేకార్తి దినపత్రిక డిసెంబర్



24

కొత్తగా ఎన్నికైన తాడ్వాయి హర్పంచుకు నర్సింగాపురం ప్రజలు సమస్యలతో స్వాగతం పలికారు, ప్రమాణాస్వీకారం సోమవారం చేశారు కొట్టెం ప్రవళిక- గున్ను మరుసటి రోజున మంగళవారం తాడ్వాయి జి పిలోని నర్సింగాపురం ప్రధానరోడ్డుకు తాగునీటిని పట్టుకునె నల్లావద్ద గుంతపడింది చాలామంది అదుపుతప్పి పడుతున్నారు ఇంతకాలు ఈసమస్యను అధికారులు, ఇంకెవరు పట్టించుకోలేదు ఈసమస్యను కొత్తసర్పంచు దృష్టికి గ్రామస్తులు తెచ్చారు, స్పందించిన సర్పంచు ఏడవ వార్డునెంబర్ శ్రావన్, యుత్ సబ్యులు కూలీలతో అక్కడకు వచ్చారు అ కందకంలో కంకర రాళ్లు వేయించి పూడిపించారు, మల్లీవర్షం నీళు ్లపోకుండా సిమెంటుతో ప్లాస్టిక్ చేయించారు, ఈవిషయం మండలకేంద్రం, ఇందిరానగరం, నర్సింగాపురం అంతా తెల్సింది కొత్తహర్పంచు అప్పుడె ప్రజాసమస్యలపై దృష్టిపెట్టడం ఎంతొబాగుందని హర్షంవ్యక్తం చేస్తున్నారు, చిన్నవయస్సులొ ఉన్నప్పటికి పెద్దమనస్సుతో సమస్యలను పట్టించుకోవడం అంటె ఆశా,మాసి కాదంటున్నారు, రాజకీయరంగంలొ ఎంతొ అనుభవం ఉండాలె, ఆర్థికంగా ఉండాలె అప్పుడె ప్రజాసమస్యలను పట్టించుకుంటారు, అని అంటారు కాథా కొత్తగా ఎన్నికైన తాడ్వాయి సర్పంచు ప్రవళిక- గున్నుకు ఎలాంటివి పైన తెలిపినవి తెటలవవు కాని ముందడుగు వేయాలి ప్రజల్లో నిలవాలి అనే ఆలోచన కలదని ఈపనులు చేయించి ప్రజల మన్ననలు పొందుతున్నారు, కొత్తసర్పంచుకు ఏడవ వార్డుసబ్యులు, యూత్ సబ్యులు కూడా పనుల్లో చేదోడు, వాదోడుగా సేవలను అందించారు, మండలకేంద్రంలోనె ఇన్ని సమస్యలు ఉంటె అధికారుల కార్యాలయాలకు కూతవేటు దూరంలోనె ఈగ్రామాలు ఉన్నాయి అధికారులు ఏం చేసినట్లు, ఏం పట్టించుకున్నట్లని ప్రజలు అంటున్నారు,

# " ఫ్రెండ్‌తో డబుల్ బెడ్ రూమ్‌లో ఏకాతంగా యువతి.. ఈలోగా తండ్రి రావడంతో!

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



తెల్లాపూర్‌లో ఓ విషాద ఘటన చోటుచేసుకుంది. తన ఫ్రెండ్‌తో కలిసి ఫ్లాట్‌లో ఉన్న యువతి తండ్రి ఆకస్మికంగా రావడంతో భయపడి తప్పించుకునే ప్రయత్నంలో ఎనిమిదో అంతస్తు నుంచి కిందపడింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫ్రెండ్‌తో కలిసి ఫ్లాట్‌లో ఉన్న సమయంలో తండ్రి అక్కడికి రావడంతో భయపడిన ఓ యువతి, తప్పించుకునే ప్రయత్నంలో ఎనిమిదో ఫ్లోర్ నుంచి కిందపడి మృతి చెందిన విషాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత బస్తీకి చెందిన 20 ఏళ్ల యువతి నగరంలోని ఓ ప్రైవేట్ సంస్థలో జాబ్ చేస్తోంది. అదే కంపెనీలో పనిచేస్తున్న ఓ యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. యువతి కుటుంబానికి తెల్లాపూర్ పరిధిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ఉంది. గురువారం యువతి తన స్నేహితుడితో కలిసి ఆ ఫ్లాట్‌కు వెళ్లి అక్కడ ఏకాంతంగా గడుపుతోంది. ఈ సమయంలో రేషన్ బియ్యం తీసుకునేందుకు యువతి తండ్రి ఫ్లాట్‌కు వచ్చాడు. బయట నుంచి ఫ్లాట్‌కు తాళం వేసి ఉన్నా.. లోపల నుంచి చప్పుళ్లు"

# ఖనిజాల అక్రమ రావణను నియత్రించడానికి జిల్లాలో ముఖ్యమైన కూడలిలో సిసి కెమెరాస్ ల ఏర్పాటు గురించి సమావేశం..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డి ఎల్ ఎస్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇసుక, ఇతర చిన్న ఖనిజాల పై జిల్లా సర్వే రిపోర్ట్ (డి ఎస్ ఆర్) తయారీ, దాని ఆమోదము యొక్క స్థితి ఇసుక , ఇతర ఖనిజాల అక్రమ రావణను నియత్రించడానికి జిల్లాలో ముఖ్యమైన కూడలిలో సిసి కెమెరాస్ ల ఏర్పాటు గురించి, గత డి ఎల్ ఎస్ సి లో ఉన్న అంశముల గురుంచి , మాగి, అచ్చంపేట్ (గ్రామాలు, నిజాంసాగర్ మండలము లో ఉన్న ఇసుక లభ్యత గురుంచి క్లుప్తంగా చర్చించారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ విక్టర్ , సబ్ కలెక్టర్ కిరణ్మయి అడిషనల్ ఎస్.పి. నరసింహ రెడ్డి, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు ,భూగర్భ శాఖా, భూగర్భ జల శాఖ , ఇతర సంబధిత కార్యాలయ అధికారులు,

# జాతీయ రహదారి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా.

-తృటిలో తప్పిన పెను ప్రమాదం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ మండలంలోని కోహిర్ ఎక్స్ రోడ్ జాతీయ రహదారి 65 (చితల్ ఘాట్ )సమీపంలో మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం సంభవించింది ముంబై నుంచి హైదరాబాద్ వెళ్తున్న డాల్ఫిన్ ట్రావెల్స్ బస్సు మరో వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కన లోయలో పడిపోయింది సమాచారం అందుకున్న పోలీస్లు,టోల్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని పోలీసులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు బస్సులోని ప్రయాణికులను అత్యవసర ద్వారం గుండా సురక్షితంగా బయటకు తీశారు ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కాబట్టి ఇకనైనా రవాణా శాఖ సిబ్బంది ట్రావెల్స్ యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలి అని ప్రయాణికులు ప్రయాణించాల్సిన బస్సులో సరుకుల అధిక లోడ్ రవాణా చేయడం వల్ల తరచూగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ (%ఎజఱ%) అధికార్లు తూ తూ మంత్రంగా తనిఖీలు చేపట్టి వదిలేస్తున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి తెలిపారు.

# నర్సంపేట శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 24



నర్సంపేట పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ నాసా కిట్లను విద్యార్థిని విద్యార్థులకు పంచడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మల్లం నవీన్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన ఆధునిక సాంకేతిక పురోగతుల గురించి విద్యార్థులకు తెలియజేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్( నేషనల్ స్పేస్ సొసైటీ )నిర్వహించేటువంటి నాసా కాంటెస్ట్లో మా పాఠశాలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అంతరిక్షానికి సంబంధించిన ఎన్నో విషయాలు తెలుసుకొని భవిష్యత్తులో అంతరిక్షంలో జీవించడానికి తగిన ప్రణాళికను రూపొందించి ప్రపంచ స్థాయిలో బహుమతులు పొందడం జరిగి%శీ%దని గత సంవత్సరం భూక్య నిహారిక రోడ్ మ్యాప్ టు స్పేస్ విభాగంలో ప్రపంచ స్థాయిలోనే మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీవిద్య,శ్రీధర్ డీజీఎం చేతన్ ఏజీఎం పద్మాకర్ అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమలరెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్ నాసా జోనల్ ఇంచార్జ్ రాజ్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

